స్నేహం

అంబుజా భూషణ్



సముద్రం లోపల కోట్ల మునులు తపస్సు చేసుకుంటున్నారేమో కాషాయం రంగులో హాయిగా ఉంది.

వల భుజాన వేసుకొని నడుస్తున్న రంగడు ఆశ్చర్యంగా ఆగిపోయాడు.

''ఆ శంకు నాకివ్వవూ ?''

''ఎవురూ నన్నేనా ?''

''అవును అదంటే నాకు చాలిష్టం.''

''తీసుకో'' వలలోంచి శంఖును అపురూపంగా అందించాడు.

ఉవ్వెత్తుగా లేచి పడిన అల గంగడి కాళ్ళ సందుగా దూరి గిలిగింత పెట్టింది.

''చూడూ ఆ కనిపించే మేడే మాది.''

''నాకు తెలుసు అక్కడేగా మా గుడిశెలు''

''అక్కడకు రా నీకు డబ్బులిస్తాను.''

''ఉహు నాకు డబ్బులొద్దు.''

''మరేం కావాలి.''

''అడిగింది ఇస్తావా''

''వో''

''వొట్టు.''

''వొట్టు.''

''మరే మరే నాకు సదూ సెప్తావా.''

''అంతే కదా ఇప్పుడు నాకు సెలవలే రేపట్నుంచి మా యింటికి రా చెప్తాను.''

''మరి నా దగ్గర పలక లేదుగా.''

''నా దగ్గరుంది ఇస్తాలే.''

రాతిమీద పడిన అల కొన్ని వేల చినుకులై చొక్కాలేని గంగడి వొంటిపై బడి జిల్లుమనిపించాయి.

''మీరు ఎన్ని సదూతూన్నారు చినబాబూ''

''ఏడోక్లాసు. నా పేరు రమేష్. నీ పేరేమిటి.''

''గంగడండీ.''

''నిన్ను గంగూ అని పిలుస్తా నువ్వు నన్ను రమేష్ అని పిలువు ఏం ?''

గంగడు బిడియంగా తలొంచుకున్నాడు.

''పర్లేదు మనిద్దరిదీ వొకే వయసుగా. ఇకనుంచీ మనిద్దరం దోస్తులం'' గంగడి భుజంపై చేయి వేశాడు రమేష్.

కడుపు నిండిన కొంగ ఆకాశంలో రెక్కలార్చుకు ఎగిరినట్లుగా ఎగిరింది గంగడి మనసు.

''వెళ్దాం పద మా మమ్మీ ఎదురు చూస్తూంటుంది.''

రమేష్ చేయి అందుకొని ఉత్సాహంగా అడుగులేశాడు గంగడు.

మర్నాడు శుభ్రంగా స్నానంచేసి రమేష్ ఇంటికేసి నడిచాడు గంగడు.

''రా గంగూ నీకోసమే ఎదురుచూస్తున్నా నా గది పైనుండిరా'' రమేష్ గంగడి చేయందుకున్నాడు.

''ఊహూ లోనకొద్దు అమ్మగారూరుకోరు'' చేయి విడిపించుకుంటూ అన్నాడు.

''ఫర్వాలేదు మా మమ్మీ నా ఫ్రెండ్స్ నందరినీ రానిస్తుంది.''

గదిలోకడుగుపెడుతూనే బుల్లి రేడియోపై ముడుచుకు పండుకొని ఉన్న శంఖు కనిపించింది.

''చినబాబు ఊహూ రమేష్ నీగది బలేగా ఉంది'' రమేష్ ఇచ్చిన పలక తీసుకొని క్రింద కూర్చుంటూ అన్నాడు.

''నువ్వు నా దోస్తువి న్నా ప్రక్కన కూర్చో'' అంటూ రమేష్‌ను కుర్చీలోంచి కూర్చోపెట్టాడు. బలపం పట్టుకొని ''అ'' దిద్దుతుంటే గంగడి చేయి వణికింది.

''ఫర్లేదు మొదట్లో అలానే ఉంటుంది చదూకుంటూ దిద్దు''.

''అ ఆ''లు దిద్దుకుంటున్న గంగడు ''బాబూ పాలు త్రాగు నాయనా'' అంటూ వచ్చిన పార్వతినిని చూస్తూనే గబుక్కున లేచి నిలబడ్డాడు.

''ఏయ్ ఎవరివి నువ్'' ముఖం చిట్లించి ఘర్జించింది పార్వతి.

''నేను, నేనాండి సేపలుపట్టే ముత్తాలు కొడుకునండీ''

''ఇక్కడ నీకేంపని పో బయటికి అందినవి పట్టుకెళతానికి ఇదో ఎత్తా. మరోసారి వచ్చావంటే కాళ్ళిరగ్గొడతాను.''

''మమ్మీ వాడు నా ఫ్రెండు నే నే రమ్మన్నాను. ఆగు గంగూ వెళ్ళొద్దు'' అరిచాడు రమేష్.

అంతే పార్వతి ఐదువ్రేళ్ళూ బలంగా రమేష్ చెంపపై బడ్డాయి. గంగడు గబగబ బయటి కెళ్ళిపోయాడు.

''వాళ్లసంగతి నీకు తెలీదు మన తోటలో కొబ్బరికాయలు కొట్టుకెళ్ళేది వాళ్ళే. ఒఠి దొంగ బుద్దులు. అట్లాంటివాడు నీకు ఫ్రెండంటే నవ్విపోతారు. జడ్జీగారబ్బాయితో స్నేహంచేస్తే వద్దన్నానా.''

''కానీ మమ్మీ వాడిది చాలా మంచిబుద్ధి.''

''పిచ్చివాడా వాడిలో పారేదీ వాడి నాన్న రక్తమేరా. ఇంకెప్పుడూ వాడితో మాట్లాడకు.''

* * *

జాలీకి బిస్కట్లు తినిపిస్తున్న రమేష్ తిన్నగావచ్చి తన వళ్ళో ఏదో పడేసరికి చేతిలోకి తీసుకున్నాడు. అదొక చిల్లపెంకు. దానిపై మసిబొగ్గుతో ''అ ఆ'' అని వ్రాసిఉంది.

క్రిందికి చూశాడు.

కొబ్బరిచెట్టు చాటున దాక్కొని నిక్కినిక్కి చూస్తున్న గంగడు కనిపించేసరికి ''వస్తున్నా పద'' అన్నట్లుగా సైగచేసి మెల్లగా మెట్లు దిగాడు.

''గంగూ కోపంవచ్చిందా మమ్మీ వెళ్ళగొట్టినందుకు.''

''నువ్వు నా దోస్తువి కోపం ఎట్లా వత్తది.''

''నీ మనసు చాలా గొప్పది అందుకే నువ్వంటే నాకిష్టం.''

''అ ఆ వొచ్చింది.''

''చూశాను.''

''తర్వాత చెప్పవా.''

''ఇ ఈ'' తనతో తెచ్చిన నోటుబుక్కులో వ్రాసిచ్చాడు రమేష్.

''రోజూ సాయంకాలం ఇక్కడికే రా నేర్పుతానూ — '' ఆ చోటు వారి ఇళ్లకు చాలా దూరంగా ఉంది.

''ఇ'' — ''ఉ''

''నీకు మంచి బట్టలు లేవా ?''

''ఊ'' — ''ఊహూ''

''నావి బిగుతైనవి ఇస్తాను రాత్రయాక మా మేడదగ్గరకురా —''

''రమేష్ ఎందుకు నేనంటే నీకింత జాలి.''

''బోల్డు డబ్బులుకు అమ్ముకోవాల్సిన శంఖు నాకు ఊరికినే ఇచ్చావ్ మరి నేనంటే నీకెందుకంతిష్టం.''

''నువ్వు ఏసుకునే మంచి గుడ్డలంటే నాకిష్టం. బేగు తగిలించుకుని బడికెలుతుంటే సూడ్డం నాకిష్టం. నేనుకూడా సదూకుంటే మీకులాగుంటానని ఆశ.

అందరూ మమ్మల్ని అరే వొరే అని పిలుస్తారు. నువ్వు మరేదగా అడిగేసరికి బలే యిట్టం ఏసింది.''

గంగడి పచ్చిపాలవంటి మాటలు రమేష్ హృదయాన్ని ఆకట్టుకున్నాయి.

ఆ రోజునుంచీ వారు ప్రాణస్నేహితులైపోయారు. రమేష్ తను తినే ప్రతి వొక్కటీ దాచి గంగడికి పెట్టేవాడు. గంగడు శరీరంలోనే కాదు కండ, చదూలోనూ పట్టేంది.

పుస్తకం చదవటంకూడా నేర్చుకున్నాడు.

''గంగూ మీ నాన్న సముద్రంపైకి పడవలో వెళ్తాడుకదా ?''

''అవును అప్పుడప్పుడు నేనూ ఎల్తా.''

''నన్నుకూడా తీసుకెళ్ళవా నాకు భలే యిష్టం.''

''అమ్మో దొరూరుకుంటాడా.''

''డాడీకి తెలిసేట్టుగా వస్తానా ? మమ్మీ డాడీ పార్టీలకెళ్ళినప్పుడెళదాం ఏం.''

'' అయ్యనడిగి చెప్తాను.''

ఉరకలేసే మనసుతో ఇంట్లోకి అడుగు పెట్టబోతున్న రమేష్ ''ఆగు'' అన్న శేఖరం ఘర్జనతో అదిరిపోయాడు.

''ఎక్కడికి పోయావ్ ?''

''షి...షికారుకు డాడీ.''

''ఎవరితో ?''

''గంగూతో.''

''వాడితో తిరగొద్దని మమ్మీ నీకు చెప్పింది కదా !'' చెళ్ళున పడింది బెల్టుదెబ్బ రమేష్ వొంటిపై.

''వాడు పూటపూటకీ కడుపుకోసం తడుపుకొనే వెధవ'', ''తోటలూ, దొడ్లూ తిరిగి దొంగతనాలు చేసే దొంగరాస్కెల్'', ''మన కాళ్ళు కడిగి చెప్పులు తుడిచే ఆ దొర్భాగ్యుడితో నీకు నేస్తమా'', ''చెప్పు ఇంకోసారి వాడితో తిరుగుతావా ?'' బెల్టు మళ్ళీ పైకి లేచింది.

కిక్కురు మనకుండా దెబ్బలన్నీ తిని తన గదిలో కెళ్ళిపోయాడు రమేష్.

ఆ రోజు నుంచి తను ఎక్కడికెళ్ళినా ప్రక్కన పనివాళ్ళుండాల్సిందే.గంగడు కనిపిస్తున్నా మాట్లాడే వీలులేదు.

గంగడి ఆశ్చర్యకరమైన చూపులు ''నువ్వూ మీ నాన్నలాంటి వాడివేనా చదూచెప్తానని వొట్టు వేశావు కదూ !'' అని వెక్కిరించినట్లుగా ఉన్నాయి.

గంగడితో మాట్లాడకుండా ఉంటే పిచ్చెక్కినట్లుగా ఉంది. ఛీ... మమ్మీ, డాడీ సముద్రపు నీరుతో సమానం. చూడటానికి ఎంత అందంగా ఉంటాయి. బుద్దులు చూస్తే ఉప్పగా, వెగటుగా.

మమ్మీ డాడీ పార్టీకెళ్ళారు. ఎలాగైనా గంగూతో మాట్లాడాలి. వాడు చింపిరిజుట్టుతో నల్లగా సముద్రం అడుగున పాచిపట్టిన రాయిలా



ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



నిర్లక్ష్య భావం

ఇతరులను లెక్కచెయ్యకపోవడం, వారిపట్ల అనాదరణ చూపడం నిర్లక్ష్యభావం అనిపించుకుంటుంది. తన సహపాఠి శ్రద్ధగా చదివి పరీక్షలో ఉత్తముడుగా నెగ్గి పేరు తెచ్చుకుని, తాను వెనకబడి ఉన్నవాడు "వాడి గొప్ప ఏముంది? చచ్చిచెడి చదివి మంచి మార్కులు తెచ్చుకున్నాడు. నేనూ వాడివలె చదివితే అంతకంటె వక్కువ మార్కులే తెచ్చుకోగలను" అని అనుకోవడం మనం చూస్తూ ఉన్నాము. అట్టివాడు ఇతరులను తక్కువగా చూస్తాడేకాని తన సోమరి తనాన్ని గుర్తించలేడు. ఎవరైనా ఉదార హృదయులు స్వార్థాన్ని విడిచి దేవసేవకై కాలాన్ని వినయోగిస్తూవుంటే, వాళ్లు తమ సంగతి పట్టించుకోకుండా పిచ్చివాళ్లయి యితరులకు సేవ చేస్తున్నారని నిరసిస్తూ వారిని అలక్ష్యంగా చూచేవారు లేకపోలేదు. అలా భావించడం వారి స్వార్థపరత్వాన్నీ, సంకుచిత భావాన్నీ, అసహనాన్నీ సూచిస్తుంది. అది హర్షించదగినది కాదు. తాము ఏమీ చెయ్యలేకపోయినా దేశసేవ చేసేవారికి తోడ్పడడం మానవుని కనీస ధర్మం. అలా తోడ్పడలేనప్పుడు అలక్ష్యభావాన్ని వ్యక్తం చెయ్యకుండా ఊరికే ఉండడం మేలు.

మంచి గుణాలు ఒకదాని వెంబడి మరొకటి రావడం కష్టం. కాని చెడ్డ గుణాలు మాత్రం ఒకదాని వెంబడి మరొకటి సులభంగా అలవడతాయి. అలసత్వం, అశ్రద్ధ కార్య నిర్వహణంలో పట్టుదల లేకుండుట అలక్ష్య భావాన్ని అనుసరించి ఉంటాయి. ఇతరులు దీనిని హర్షించరు. ఇతరులను లక్ష్యం చెయ్యని వారిని ఎవ్వరూ గౌరవించరు.

ప్రతివ్యక్తి ఏదో ఒక చిన్న పనికయినా ఇతరులపయి ఆధారపడి ఉండవలసినదే! "నాకేమి?" అని నిస్సహాయంగా– ఒంటరిగా ఉండడం సాధ్యంకాదు. ఇతరులను నిర్లక్ష్యంగా చూస్తే – ఒకప్పుడు వారివల్ల జరగవలసిన పని జరగకుండా పోతుంది. అంతేకాదు ఈ చెడు స్వభావంవల్ల ఇతరులకు మనయెడల నిరసనభావం ఏర్పడుతుంది. మనం తలపెట్టిన పనులకు ఆటంకాలు కలుగుతాయి. మనం అనాదరించిన వ్యక్తి మనపయి దుష్ప్రచారం చెయ్యవచ్చు.

దుర్గుణమైన యీ నిర్లక్ష్య భావానికి దూరంగా వుండడం ఎంతో మేలు. దీనివల్ల ఇతరులకు నొప్పి కలుగుతుంది. దానివల్ల మనకూ చేటు సంభవించవచ్చును.

గౌరవం యిచ్చి పుచ్చుకోవాలంటారు. అంటే మనం యితరులను గౌరవిస్తే వారు మనలను గౌరవిస్తారు. ఆ విధంగానే మనం యితరులను అలక్ష్యం చెయ్యకపోతే మనలనూ వారు అలక్ష్యం చెయ్యరు

అలక్ష్య భావం మన మనస్సును అంటకుండా ఉండేటట్లు చూసుకోవలసి ఉన్నది. ★

స్నేహం

ఉంటేనేం.వాడి స్నేహంలో ముత్యాలు దొరకవూ? ఆలోచిస్తున్న రమేష్ ఈల వింటూనే సంతోషంతో ఎగిరిపడ్డాడు.

ఆ ఈలకి సంకేతం తనకి తెలుసు. పడవపై వెళ్ళేందుకు గంగూ తెలిపే గుర్తది.

అంతే! పట్టరాని ఆనందంతో చకచక మెట్లు దిగుతూ జర్రున జారిపడ్డాడు.

రమేష్ పడటం చూడగానే గంగడు కెవ్వున కేక వేస్తూ అక్కడికి పరుగెట్టుకొచ్చాడు.

ఇది జరిగిన పది రోజులకు శేఖరం, పార్వతి వంటింట్లో అడుగుపెట్టూనే స్థాణువులై పోయారు.

తమ డైనింగ్ టేబిల్‌మీద రమేష్ ప్రక్కన కూర్చొని ఇడ్లీలు తింటూ గంగూ.

శేఖరం కోపంతో వణికిపోయాడు. "రేయ్ రాస్కెల్ పో బయటికి" అంటూ గంగడి జుట్టు పట్టుకొని పైకి లేపాడు.

"ఆగండి డాడీ వాడి సొమ్ము వాడు తింటున్నాడు. ఇంకా చెప్పాలంటే వాడి సొమ్ము మీరూ తింటున్నారు." అరిచాడు రమేష్.

"చూడూ వాడు నీకేమైనా సహాయం చేస్తే ప్రతిఫలం ముట్టచెప్పు అంతేకానీ నెత్తినెక్కించుకోకూడదు."

"డాడీ వీళ్ళు ప్రాణాలకు తెగించి సముద్రం పైకి వెళ్ళి తెచ్చుకునే చేపలు మీరు అదిరించి బెదిరించికొని ఎక్కువ లాభాలకు అమ్ముకుంటున్నారట కదా?"

శేఖరం నుదురు ముడుతలు పడింది.

"ఈ మేడ, ఈ వస్తువులు, ఈ తిండి వీరి కష్టార్జితంలోనివి కావా?!"

"ఆ లెక్కన వీళ్ళు మనదగ్గర ఎన్ని డబ్బులు దాచుకున్నట్లు లెక్క. మీరు కాదూ అని గొంతు చించుకున్నా మీకు ధర్మం చేసినట్లవుతుంది. వాడి తిండి వాడు తింటుంటే నోటి దగ్గరిది లాగేస్తున్నారు. ఎంత దౌర్జన్యం డాడీ –"

శేఖరం ముఖంలో నెత్తురు ఎవరో తోడేసినట్లుగా తెల్లగా పాలిపోయింది.

"వీడు బీదవాడు, గలీజువాడు, అంటరానివాడు అన్నారే. ఆ రోజు నేను మెట్లమీదనుంచి పడి రక్తం కోల్పోయిన రోజు వీడు కాదూ నాకు రక్తం దానం చేసింది. అప్పుడు మీకు అంటు, హోదా గుర్తుకు రాలేదా?"

శేఖరం, పార్వతి వదనాలు నల్లగా మాడిపోయాయి.

"మమ్మీ! బుద్ధులు క్రొత్తగా రావు బాబూ ఆ రక్తంలోనే ఉంటాయి అన్నావుగా, ఇప్పుడు వాళ్ళ రక్తమే నాలోనూ ఉంది. వాడు దొంగవెధవ, అడుక్కుతినే వెధవైతే నేనేం ఔతానూ."

సింహాన్ని చీమ చెంపపై చరిచినట్లుగా విలవిలాడింది పార్వతి.

"డాడీ. నా కారులో ఎక్కాలని, నా పేపరు చూచి వ్రాసి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని, నా పాకెట్ మనీ చూచి రవీ, వాసు, రాము నాతో స్నేహాలు చేశారు.

మీకు పుట్టాను కనుక చూడాల్సిన బాధ్యత మీది కనుక మీరు ప్రేమగా చూస్తున్నారు నన్ను.

కానీ డాడీ: వీడికి నామీద ఉన్న ప్రేమలో స్వార్థం లేదు. స్నేహంలో మలినత్వం లేదు. అందుకే డాడీ వీడి స్నేహం నాకు కావాలి. రక్త సంబంధం లేకపోయినా ఉండొచ్చు కానీ మనసు విప్పి చెప్పుకునే మిత్రుడు లేకపోతే క్షణం గడవదు.

ఇప్పుడు వీడిని ఏంఅన్నా, ఏంచేసినా నన్ను అన్నట్లే లెక్క. చెప్పండి డాడీ వీడితో నన్ను బయటికెళ్లమంటారా."

"వారే బాబూ కుళ్లిపోయిన సమాజం లోంచి, పొగరుబోతు అహంకారుల జాబితాలోంచి మేము విడిగా బుద్ధి తెచ్చుకొని వచ్చాంరా. మాకు ఇకనుంచి ఇద్దరు బిడ్డలు." అంటూ శేఖరం, పార్వతి పశ్చాత్తాపంతో రమేష్ గంగడి తలలు నిమిరి దగ్గరకు తీసుకున్నారు. ★